KR TV
మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 191 | గురువారం 12 జూన్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-



# ముగిసిన విచారణ

**●కాళేశ్వరం కమిషన్ ఎదుట ముగిసిన కేసీఆర్ విచారణ ●50 నిమిషాల పాటు కొనసాగిన విచారణ ●కేసీఆర్‌ను ప్రశ్నించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ●కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంపై కమిషన్ ప్రశ్నలు ●కమిషన్ ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన కేసీఆర్ ●ఆనకట్టల నిర్మాణ నిర్ణయం ఎవరిదన్న కమిషన్ ●రీఇంజినీరింగ్ గురించి వివరించిన కేసీఆర్ ●కేబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే నిర్మించామన్న కేసీఆర్ ●అన్ని అనుమతులు తీసుకున్నామన్న కేసీఆర్ ●కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన పుస్తకాన్ని.. కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్‌కు అందించిన కేసీఆర్**

2 లో

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. దాదాపు 50 నిమిషాల పాటు విచారణ సాగింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్‌ను కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది.

రీఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు.

ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు.

బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు.

## గాలి జనార్ధన్ రెడ్డికి బిగ్ రిలీఫ్..



2 లో

ఓబుళాపురం అక్రమ తవ్వకాల కేసు లో సీబీఐ కోర్టు విధించిన శిక్షను సస్పెండ్ చేయాలంటూ మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి. బీవీ శ్రీనివాస రెడ్డి, వీడీ రాజగోపాల్, అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్లలపై తెలంగాణ హైకోర్టు బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ మేరకు ధర్మాసనం సంచలన తీర్పును వెలువరించింది. కేసులో ఇంతకు ముందుకు సీబీఐ కోర్టు విధించిన శిక్షను రద్దు చేస్తున్నట్లుగా ప్రకటించింది.

## ఆ మూడు పథకాలు పెద్ద "స్కామ్"



2 లో

**●కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథలో భారీ మోసాలు ●ప్రాజెక్టుల పేరుతో పింక్ బలగం దోచుకుంది ●తెలంగాణ జాతిపిత కేసీఆర్ నేడు విచారణలో నిలబడే పరిస్థితి ●తప్పు చేసినవారిని వదిలే ప్రసక్తే లేదు - పొంగులేటి హెచ్చరిక**

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి బీఆర్ఎస్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ములుగు పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన మూడు పథకాలు పెద్ద స్కామ్ అని పేర్కొన్నారు. గులాబీ పార్టీ నాయకులు డబ్బా కొట్టుకుంటున్న కాళేశ్వరం ప్రాజెక్టు , ధరణి మిషన్ భగీరథ థకాలు భారీ మోసం అని, వీటిలో ఆ పార్టీ కీలక నేతలు ఇష్టారీతిన దండుకున్నారని మండిపడ్డారు.

## బీజేపీకి జగన్ దత్తపుత్రుడు

: వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు



2 లో

బీజేపీ కి వైఎస్ జగన్ దత్త పుత్రుడు అని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె పాల్గొన్నారు.. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ బీజేపీతో చంద్రబాబుది పొత్తు అయితే జగన్‌ది అక్రమ పొత్తు అని ఆమె వ్యాఖ్యానించారు.



2 లో

## నా దగ్గర ఉన్న శాఖలే కొత్త మంత్రులకు ఇస్తా..

**●వాటిపై ఢిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదు**

**●ఒక్కడినే నిర్ణయం తీసుకోలేను.. మంత్రుల శాఖలపై సంప్రదించి తుది తీర్మానం ●పనిభారం ఎక్కువైతే మార్పులు పరిశీలిస్తాం ●కుల గణన కేవలం జనాభా లెక్కలు కాదు, ఇది సామాజిక-ఆర్థిక సర్వే ●తెలంగాణలో కుల గణన విధానాన్ని కర్ణాటకకు వివరించేందుకు ఢిల్లీకి వచ్చాను ● తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకుంటున్నదని కిషన్ రెడ్డే ●ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ లో సీఎం రేవంత్ రెడ్డి**

తన దగ్గర ఉన్న శాఖలే కొత్త మంత్రులకు ఇస్తానని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు వెళ్లగానే అందరితో సంప్రదించి కొత్త మంత్రుల శాఖలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పనిభారం ఎక్కువైందని ఏ మంత్రి అయినా చెప్తే అప్పుడు ఆలోచిస్తానన్నారు. మంత్రుల శాఖల మార్పులు, చేర్పులపై తాను ఒక్కడినే అధిష్టానంతో చర్చించి నిర్ణయం తీసుకోలేనన్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై ఢిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం తెలిపారు. మూడు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఉన్న విషయం తెలిసిందే.

ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. 'నా దగ్గర ఉన్న శాఖలే కొత్త మంత్రులకు ఇస్తాను. హైదరాబాద్‌కు వెళ్లగానే అందరితో సంప్రదించి కొత్త మంత్రులకు శాఖలకు కేటాయిస్తాను.



## దోచుకోవడానికే డిజైన్లు మార్చారు

: ఎంపీ చామల కిరణ్ కుమార్

**●రేవంత్‌పై కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించిన చామల ●కేసీఆర్ ఎందుకు ఓపెన్ కోర్టులో వాంగ్మూలం ఇవ్వలేదు ●కాళేశ్వరం ప్రాజెక్టు మంచి కోసం జరిగి ఉంటే.. విచారణ కమిషన్ అవసరం ఉండేది కాదు ●ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదు కమిషన్‌కు, కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు-చామల**

కాళేశ్వరం విచారణ వెనుక రేవంత్ రెడ్డి కక్ష్య పూరిత దురుద్దేశం ఉందన్న బీఆర్ఎస్ నేత కేటీఆర్ వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ కమిషన్ కేసీఆర్, ఈటల, హరీష్ రావు, తదితర ఉన్నతాధికారులకు నోటీసులు ఇచ్చిందని, వారంతా ఓపెన్ కోర్టులో వాంగ్మూలం ఇస్తే, కేసీఆర్ మాత్రం ఓపెన్ కోర్టులో ఎందుకు వాంగ్మూలం ఇవ్వలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిజంగా రాష్ట్ర బాగు కోసమే కట్టి ఉంటే, ఇపుడు ఈ విచారణ అవసరం ఉండేది కాదని ఎద్దేవా చేశారు.

2 లో

## కాళేశ్వరంను చిల్లర రాజకీయాల కోసం వాడుతున్నారు

కేటీఆర్

**●రేవంత్ రెడ్డికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు ● ఇండ్లు కూల్చే రేవంత్‌కు కేబినెట్ పనితీరు తెలియదు ● రేవంత్ రెడ్డి వంటి చిల్లర నాయకుడిని వదిలిపెట్టం - కాంగ్రెస్‌ను బొంద పెడతాం ● ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం డ్రామాలే కాక.. మంత్రి శాఖలు కేటాయించలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి - కేటీఆర్**



2 లో

## నేటి మాట

ఎవరి కోసమో, దేనికోసమే ఎదురు చూడకండి. మీరు చేయగలిగింది చేయండి. ఎవరి మీదా ఆశ పెట్టుకోకండి.



-స్వామి వివేకానంద

## కేసీఆర్ ఒక్కడితోనే తెలంగాణ రాలే..

- ఎంపీ బలరాం నాయక్



2 లో

ములుగు జిల్లాలో జరిగిన ఇంద్ర మహిళ పట్టాల పంపిణీ కార్యక్రమం సభ రాజకీయ వ్యాఖ్యలతో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు, ములుగు ఎంపీ బలరాం నాయక్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## దేశమంతా డబుల్ ఇంజన్ సర్కార్‌ను కోరుకుంటున్నది

: బండి సంజయ్



2 లో

దేశమంతా ప్రధాని మోడీ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్‌ను కోరుకుంటోందని, ఈ డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే ఏపీలో అభివృద్ధి మెరుపు వేగంతో జరుగుతోందని బండి సంజయ్ అన్నారు. తిరుపతిలో కేంద్రమంత్రి బండి ఇవాళ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మోదీ 11 ఏళ్ల పాలన విశేషాలను వివరించారు.

## నా ప్రయాణం ఇక్కడితో ఆగదు

కోమటిరెడ్డి రాజగోపాల్ ఆసక్తికర ట్వీట్

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కీలకమైన నేతల్లో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఒకరు. అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం తర్వాత ఎంపీ ఎన్నికల్లో తనకు పార్టీ ఇచ్చిన కర్తవ్యాలను విజయవంతం చేసి.. మంత్రి పదవిపై అనేక ఆశలు పెట్టుకున్నారు



2 లో

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



# ముగిసిన విచారణ..

మొదటి పేజీ తరువాయి

టెక్నికల్ టీం మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీం ఇచ్చిన నివేదిక మేరకు లోకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు.



విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు అభివాదం చేశారు మాజీ సీఎం. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు.

కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్దిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ ఆనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది.

### యశోదా ఆస్పత్రికి కేసీఆర్

కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసిన తర్వాత కేసీఆర్ నేరుగా యశోదా ఆస్పత్రికి బయలుదేరి వెళ్లారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కేసీఆర్ పరామర్శించనున్నారు. కేసీఆర్ కాళేశ్వరం విచారణ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి సిద్దిపేటలోని ఫాంహౌస్‌కు వెళ్లారు. అయితే అక్కడ ప్రమాదవశాత్తు ఎమ్మెల్యే జారి పడ్డారు. ఈ క్రమంలో ఆయన తుంటి ఎముకలో గాయమైంది. వెంటనే ఆయనను హుటాహుటిన అంబులెన్స్‌లో హైదరాబాద్‌లోని యశోదా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి చికిత్స పొందుతున్నారు.

# జూలై 1 నుంచి తత్కాల్ టికెట్లకు కొత్త రూల్స్



తత్కాల్ టికెట్ల జారీకి కేంద్ర ప్రభుత్వం కొత్త రూల్స్ తీసుకు వచ్చింది. జులై 1 నుంచి తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఈ-ఆధార్ ధృవీకరణ తప్పనిసరి అని ప్రకటించింది. టికెట్లు కూడా ఖచ్చితంగా IRCTC యాప్ లోనే బుక్ చేసుకోవాలని తెలిపింది. ఈ మేరకు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ప్రకటన జారీ చేశారు. ఈ కొత్త నియమం ద్వారా ప్రయాణికులకు అత్యవసర సమయంలో కన్ఫర్మ్ టికెట్లు సులభంగా దొరికే వెసులుబాటు కలగనుంది. అలాగే ఏజెంట్లు ఆటోమేటెడ్ సాఫ్ట్‌వేర్‌లతో భారీగా టికెట్ల బ్లాక్ చేసుకునే దందాకు అడ్డుకట్ట పడనుంది. తత్కాల్ టికెట్ బుక్ చేసేటప్పుడు ప్రయాణికులు తమ ఆధార్ నంబర్‌తో లింక్ అయిన ఫోన్‌కు వచ్చే ఓటీపీ తో గుర్తింపును నిర్ధారించాలి.

ఈ విధానం ద్వారా నకిలీ ఖాతాలు, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు టికెట్ల విక్రయాన్ని నిరోధించవచ్చని, ఇప్పటికే ఏఐ సాయంతో 2.5 కోట్ల అనధికార ఐడీలను రద్దు చేసినట్లు రైల్వే శాఖ తెలిపింది. అయితే, ఓటీపీ ఆలస్యం కావడం వంటి సమస్యలు బుకింగ్‌ను అడ్డుకోవచ్చనే ఆందోళన కొందరు వ్యక్తం చేశారు. దీని కోసం రైల్వే శాఖ మరింత సాంకేతిక టెక్నాలజీని వాడనున్నట్టు తెలుస్తోంది.

# 'నా ప్రయాణం ఇక్కడితో ఆగదు'..

## కోమటిరెడ్డి రాజగోపాల్ ఆసక్తికర ట్వీట్

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కీలకమైన నేతల్లో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఒకరు. అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం తర్వాత ఎంపీ ఎన్నికల్లో తనకు పార్టీ ఇచ్చిన కర్తవ్యాలను విజయవంతం చేసి.. మంత్రి పదవిపై అనేక ఆశలు పెట్టుకున్నారు. కానీ ఇటీవల జరిగిన కేబినెట్ విస్తరణలో రాజగోపాల్ రెడ్డి కి ఊహించని షాక్ తగిలింది. సామాజిక సమీకరణల నేపథ్యంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కకుండా పోయింది. దీంతో అసహనానికి లోనైన ఆయనను పార్టీ పెద్దలు బుజ్జగించారు. దీంతో ఈ రోజు ఉదయం ఎవరూ ఉహించిన విధంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనూహ్య పోస్ట్ పెట్టారు. అందులో.. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన మంత్రులకు ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

వారికి ప్రజలకు సేవ చేయడంలో సంపూర్ణ విజయం దక్కాలని కోరుకుంటున్నాను. నాకు రాజకీయాలు అంటే పదవులు, అధికారాలు కాదు. ప్రజల పట్ల నా నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల నా కలలే నాకు ప్రేరణగా నిలిచాయి. ఈ కారణంతోనే.. నేనే తిరిగి కాంగ్రెస్ పార్టీకి వచ్చాను. ఈరోజు నేను మంత్రిగా లేకపోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతాను. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో నేను ఎప్పటికీ ముందుంటాను. నా రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదు. కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పనిచేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుంది. అదే మార్గాన్ని నేను ఎంచుకున్నాను." అని రాసుకొచ్చారు. కాగా ఈ ట్వీట్ కాంగ్రెస్ నేతల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని హైకోర్టులో 4 పిటిషన్లు



తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టులో నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గత నెలలోనే ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పునర్‌మూల్యాంకనం చేయాలని లేదా మరోసారి మెయిన్స్ నిర్వహించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు. అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ పత్రాల మూల్యాంకనం చేయించామని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపికైన అభ్యర్థులు నష్టపోతారని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చని ఆదేశించింది.

గ్రూప్-1 నియామకాలపై విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ గ్రూప్-1కు ఎంపికైన నలుగురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ రోజు విచారణ సందర్భంగా స్టే వెకెట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటరు దాఖలు చేయడానికి టీజీపీఎస్సీ, ఇతర న్యాయవాదులు సమయం కోరారు. విచారణను ఆలస్యం చేయొద్దని, దీని వల్ల ఎంపికైన అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటాయని హైకోర్టు తెలిపింది. వినిపించిన వాదనలే మళ్లీ వినిపించొద్దని, ఈనెల 30న పూర్తి స్థాయి వాదనలు వింటామని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

# నా దగ్గర ఉన్న శాఖలే కొత్త మంత్రులకు ఇస్తా..

మొదటి పేజీ తరువాయి

తన దగ్గర ఉన్న శాఖలే కొత్త మంత్రులకు ఇస్తానని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు వెళ్లగానే అందరితో సంప్రదించి కొత్త మంత్రుల శాఖలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పనిభారం ఎక్కువైందని ఏ మంత్రి అయినా చెప్తే అప్పుడు ఆలోచిస్తానన్నారు. మంత్రుల శాఖల మార్పులు, చేర్పులపై తాను ఒక్కడినే అధిష్టానంతో చర్చించి నిర్ణయం తీసుకోలేనన్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై ఢిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం తెలిపారు. మూడు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఉన్న విషయం తెలిసిందే.

ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. 'నా దగ్గర ఉన్న శాఖలే కొత్త మంత్రులకు ఇస్తాను. హైదరాబాద్‌కు వెళ్లగానే అందరితో సంప్రదించి కొత్త మంత్రులకు శాఖలకు కేటాయిస్తాను. పనిభారం ఎక్కువైందని ఏ మంత్రి అయినా నాకు చెప్తే అప్పుడు ఆలోచిస్తాను. ఇక్కడ మీకో విషయం చెప్పాలి.. మంత్రుల శాఖల మార్పులు, చేర్పులపై నేను ఒక్కడినే అధిష్టానంతో చర్చించి నిర్ణయం తీసుకోలేను. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి లేకుండా.. మంత్రుల శాఖల మార్పులు, చేర్పులపై ఎలా నిర్ణయం తీసుకుంటాం' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

'తెలంగాణలో విజయవంతంగా పూర్తి చేసిన కుల గణనపై మేము పాటించిన విధానాన్ని కర్నాటకకు తెలియజేయడానికి నేను ఢిల్లీకి వచ్చాను. నాతో సహా కర్నాటక సీఎం, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసి వేణుగోపాల్, రాహుల్ గాంధీ సమావేశమయ్యాం. కుల గణనలో కుల జనాబా లెక్కింపు ఒక అంశం మాత్రమే. వాస్తవానికి కుల గణన అన్నది సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ సర్వే. స్థానిక సంస్థల్లో మేం చేసిన కుల గణన ప్రకారమే 42 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తుంది' అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

# కేసీఆర్ ఒక్కడితోనే తెలంగాణ రాలే - ఎంపీ

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ.. ములుగు జిల్లాలోని నా పరిధిలో ఉన్న రెండు మండలాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత సీతక్కదే అని స్పష్టం చేశారు. అలాగే ప్రజలకు ప్రస్తుతం మార్కెట్ ధర రూ.60 ఉన్న సన్నబియ్యం ఉచితంగా అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ సామాజిక సంకల్పానికి నిదర్శనమని అన్నారు.

అయితే, ఈ సభలో ఎంపీ బలరాం నాయక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గిరిజన యూనివర్సిటీకి ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు వస్తున్నాయి. మొత్తం 800 కోట్ల నిధులు తీసుకువస్తున్నాం అని అన్నారు. మారుమూల గ్రామాలకు బ్రిడ్జిలు నిర్మించేందుకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అలాగే ఆయన హరితహారం పథకంపై సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. హరితహారం పేరుతో హరీష్ రావు 35 వేల కోట్ల రూపాయలు తినేశారు. నేను దీనిని నిరూపించగలను, హరీష్ రావు సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. పైసలు తిన్నందువల్లే కేసుల్లో తిరుగుతున్నారు అంటూ విమర్శలు గుప్పించారు.

అకాగే తెలంగాణ ఏర్పాటుపై కూడా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.. కేసీఆర్ ఒక్కడితో తెలంగాణ రాలేదు. సోనియా గాంధీ ఇచ్చారు. మేమందరం హౌస్ లో కొట్లాడితే తెలంగాణ వచ్చిందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో మరో 25 ఏళ్ల పాటు కాంగ్రెస్‌ను నిలబెట్టాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తోందని అన్నారు.

# గాలి జనార్ధన్ రెడ్డికి బిగ్ రిలీఫ్..

ఓబుళాపురం అక్రమ తవ్వకాల కేసు లో సీబీఐ కోర్టు విధించిన శిక్షను సస్పెండ్ చేయాలంటూ మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి. బీవీ శ్రీనివాస రెడ్డి, వీడీ రాజగోపాల్, అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్లలపై తెలంగాణ హైకోర్టు బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ మేరకు ధర్మాసనం సంచలన తీర్పును వెలువరించింది. కేసులో ఇంతకు ముందుకు సీబీఐ కోర్టు విధించిన శిక్షను రద్దు చేస్తున్నట్లుగా ప్రకటించింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అదేవిధంగా రూ.10 లక్షల చొప్పున 2 పూచీకత్తులు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. దేశం విడిచి ఎక్కడికీ వెళ్లొద్దని.. పాస్‌పోర్టును వెంటనే విచారణ అధికారులకు సరెండర్ చేయాలని ధర్మాసనం పేర్కొంది.

కాగా, జైలు శిక్ష సస్పెన్షన్ పిటిషన్‌పై మంగళవారం వాదనలు కొనసాగాయి. జనార్ధన్ రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాదులు నళిన్‌కుమార్, నాగముత్తు వాదించారు. పిటిషనర్ ఇప్పటికే 50 శాతానికి పైగా అంటే మూడున్నరేళ్ల పాటు జైలు జీవితం అనుభవించారని కోర్టు విన్నవించారు. మరో మూడున్నరేళ్ల జైలు శిక్ష మాత్రమే మిగిలి ఉందని.. ఈ దశలో శాసనసభ్యత్వం కోల్పోకుండా సీబీఐ కోర్టు తీర్పును సస్పెండ్ చేయాలని వాదించారు. అయితే, శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ఇప్పటికే కర్ణాటక అసెంబ్లీ కార్యదర్శి గతనెలలో నోటిఫికేషన్ జారీ చేశారని.. ఖాళీ అయిన స్థానానికి ఎన్నికల నోటిఫికేషన్ వస్తే కోలుకోలేని నష్టం కలుగుతుందని తెలిపారు. బెయిల్ విషయంలో ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయని సీబీఐ.. జైలు శిక్షను సస్పెండ్ చేసే విషయంలో వ్యతిరేకించడం కరెక్ట్ కాదన్నారు. దీంతో ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం సీబీఐ కోర్టు విధించిన శిక్షను రద్దు చేస్తూ.. షరతులతో కూడిన బెయిల్ మంజూరు మంజూరు చేసింది.

ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో 14 ఏళ్ల సుధీర్ఘ విచారణ అనంతరం సీబీఐ కోర్టు తుది తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ కేసులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రిటైర్డ్ %xూూ% కృపానందంను మినహాయించి.. మిగిలిన ఐదుగురిని దోషులుగా తేలుస్తూ సీబీఐ కోర్టు తీర్పును వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీ, గాలి జనార్ధన్ రెడ్డి, బీవీ శ్రీనివాస్, వీడీ రాజగోపాల్, అలీఖాన్‌లను దోషులుగా తేల్చింది. వారికి ఏడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించింది.

# దేశమంతా డబుల్ ఇంజన్ సర్కార్ ను కోరుకుంటున్నది : బండి సంజయ్



దేశమంతా ప్రధాని మోడీ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్‌ను కోరుకుంటోందని, ఈ డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే ఏపీలో అభివృద్ధి మెరుపు వేగంతో జరుగుతోందని బండి సంజయ్ అన్నారు. తిరుపతిలో కేంద్రమంత్రి బండి ఇవాళ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ%ొ% మోదీ 11 ఏళ్ల పాలన విశేషాలను వివరించారు.

ఇప్పటికే ఏపీకి 8 కేంద్రీయ విద్యాలయాలను కేంద్రం ఇచ్చిందని, రాష్ట్రంలో ఇప్పటి వరకు 4,741 కి.మీ హైవేలను నిర్మించామని వెల్లడించారు. పలు ఎయిర్‌పోర్టు లను మరింత ఆధునీకరిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే రైల్వే బడ్జెట్‌లో ఏపీకి పెద్దపీట వేశామని, అమృత్ మహోత్సవంలో భాగంగా.. రాష్ట్రంలోని అనేక రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే ఏపీకి 24 లక్షల ఇళ్లను మంజూరు చేశామని కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడించారు.

# దోచుకోవడానికే డిజైన్లు మార్చారు : ఎంపీ చామల కిరణ్ కుమార్

కాళేశ్వరం విచారణ వెనుక రేవంత్ రెడ్డి కక్ష్య పూరిత దురుద్దేశం ఉందన్న బీఆర్ఎస్ నేత కేటీఆర్ వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ కమిషన్ కేసీఆర్, ఈటల, హరీష్ రావు, తదితర ఉన్నతాధికారులకు నోటీసులు ఇచ్చిందని, వారంతా ఓపెన్ కోర్టులో వాంగ్మూలం ఇస్తే, కేసీఆర్ మాత్రం ఓపెన్ కోర్టులో ఎందుకు వాంగ్మూలం ఇవ్వలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిజంగా రాష్ట్ర బాగు కోసమే కట్టి ఉంటే, ఇపుడు ఈ విచారణ అవసరం ఉండేది కాదని ఎద్దేవా చేశారు.

ప్రాజెక్టు నిర్మాణంలో డిజైన్ మార్పులు ముమ్మాటికీ దోచుకోవడానికే జరిగాయని స్పష్టం చేశారు. కమిషన్ మీద ఎలాంటి ప్రభుత్వ ఒత్తిళ్లు లేవని, స్వతంత్రంగా పనిచేస్తోందని, ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదని చెప్పారు. కాగ కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్ ఇప్పటివరకు అధికారులు, ఇంజనీర్ల నుంచి సాక్ష్యాలు సేకరించి, నివేదిక సిద్ధం చేస్తోంది. అలాగే కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్‌లను కూడా విచారించింది. త్వరలోనే ప్రభుత్వానికి తుది నివేదిక ఇవ్వనుంది.

# కాళేశ్వరంను చిల్లర రాజకీయాల కోసం వాడుతున్నారు.. కేటీఆర్

కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. బీఆర్కే భవన్‌లో ఆయనను కమిషన్ చైర్మన్ జస్టిస్ పీ చంద్రఘోష్, కార్యదర్శి మరళీధర్ ప్రశ్నించారు . ఈ క్రమంలోనే బీఆర్కే భవన్ బయట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో వంద కాంపోనెంట్స్ ఉన్నాయని.. ఒక్కదాంట్లో చిన్న సమస్య వస్తే ఆ ప్రాజెక్టు మొత్తం వేస్ట్ అంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్‌కు మంచి పేరు రావడం ఇష్టం లేక మేడిగడ్డపై కాంగ్రెస్ వాళ్లే కుట్రలు చేసి ఉంటారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నాలుగేళ్లలో పూర్తి చేసి 40 లక్షల ఎకరాలకు నీళ్లందించామని అన్నారు.

రాష్ట్రంలో రైతన్నలు సాగు నీటికి అలమటిస్తుంటే.. సీఎం రేవంత్ రెడ్డి తన మంత్రులకు శాఖలు డిసైడ్ చేసేందుకు ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నాడని ఫైర్ అయ్యారు. నీటీ పారుదల రంగంపై కేసీఆర్‌కు ఉన్న అవగాహన మరెవరికీ ఉందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయలేకనే.. ప్రజల దృష్టిని మరల్చడానికి కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఆడుతున్న డ్రామాలు ఇవి అని కామెంట్ చేశారు. కేసీఆర్‌పై కక్ష సాధింపు, రాజకీయ వేధింపులు తప్ప ఇందులో మరో విషయం లేదన్నారు. మరో వంద జన్మలెత్తినా.. కేసీఆర్ గొప్పతనం రేవంత్ రెడ్డికి అర్థం కాదని అన్నారు. రూ.94 వేల కోట్ల ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందంటూ అంటూ కాంగ్రెస్, బీజేపీ నేతలు చేస్తున్న వినడానికి ఫన్నీగా ఉందని.. రాబోయే రోజుల్లో వారు ప్రజల ముందు నవ్వులపాలు కాక తప్పదని కేటీఆర్ కామెంట్ చేశారు.

# బీజేపీకి జగన్ దత్త పుత్రుడు

## : వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు

బీజేపీ కి వైఎస్ జగన్ దత్త పుత్రుడు అని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె పాల్గొన్నారు.. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ బీజేపీతో చంద్రబాబుది పొత్తు అయితే జగన్‌ది అక్రమ పొత్తు అని ఆమె వ్యాఖ్యానించారు. బీజేపీ మీద చంద్రబాబు, జగన్ ఈగ కూడా వాలనివ్వరన్నారు. బీజేపీని విమర్శించే దమ్మున్న పార్టీ కాంగ్రెస్ అని షర్మిల చెప్పారు. బీజేపీ అరాచకాలను ప్రశ్నించేది కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. బీజేపీ రాష్ట్రానికి మోసం చేస్తుంటే ప్రశ్నించే దమ్ము జగన్‌కి, చంద్రబాబుకి లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విభజన సమస్యలు ఉన్నాయని చెప్పారు. విభజన హామీలు బీజేపీ అమలు చేయడం లేదని మండిపడ్డారు. ప్రత్యేక హెూదా వచ్చి ఉంటే రాష్ట్రం ఎప్పుడో బాగుపడి ఉండేన్నారు. హెూదా పేరుతో ఇంతకాలం టీడీపీ , వైసీపీ రాజకీయాలు చేశాయన్నారు. ప్రత్యేక హెూదా కోసం ఎవరు కూడా నోరు మెదపడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో ప్రజలకు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీ అని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు..

# ఆ మూడు పథకాలు పెద్ద స్కామ్ : మంత్రి పొంగులేటి శ్రీనివాస్

మొదటి పేజీ తరువాయి



ప్రాజెక్టుల పేరుతో పింక్ బలగాన్ని పెంచుకొని, ప్రజలపై దౌర్జన్యం చేశారని అన్నారు. తెలంగాణ జాతిపితను అని ప్రకటించుకున్న కేసీఆర్ నేడు విచారణ కమిషన్ ముందు నిలుచున్నారని ఎద్దేవా చేశారు. ఏ తప్పు చేయకపోతే ఈరోజు ఈ గతి ఎందుకు పడుతుంది అని ప్రశ్నించారు. తప్పు చేసినవారు ఎంతటి వాళ్ళైనా సరే వదిలే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# మోదీ ఇచ్చిన హామీల పరిష్కారానికి డేట్ చెప్పాలి: తమ్మినేని వీరభద్రం




ఆపరేషన్ కగార్ పేరుతో చేస్తున్న హత్యాకాండను తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం కేంద్రకమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలంటూ శాంతిచర్చల కమిటీ హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించింది. కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేసింది.

ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ... దేశంలో పేదరికాన్ని తొలగిస్తే వామపక్ష ఉగ్రవాదం ఉండదన్నారు. "మావోయిస్టులను 2026 మార్చి 31 నాటికి అంతం చేస్తామని ప్రకటిస్తున్నారు. నరేంద్రమోదీ ఇచ్చిన హామీల పరిష్కారానికి డేట్ చెప్పాలి. శాంతి చర్చల కమిటీ 17న చేపట్టే మహాధర్నాను పార్టీలకు అతీతంగా విజయవంతం చేయాలి" అని కోరారు. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, జస్టిస్ చంద్రకుమార్, చెరుకు సుధాకర్, వామపక్ష పార్టీల నేతలు సమావేశంలో పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్టులపై సీఎం సమీక్ష.. కీలక ఆదేశాలు



అమరావతి ,11 జూన్ (క్రాంతి న్యూస్):ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా చేస్తామంటోన్న విశాఖపట్నంలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఈ రోజు విజయవాడ, విశాఖపట్నం సహా రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాల నుంచి దేశంలోని వివిధ నగరాలకు, అంతర్జాతీయ నగరాలకు కనెక్టివిటీ విషయంలోనూ శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం (గన్నవరం ఎయిర్‌పోర్ట్) టెర్మినల్ భవనాల నిర్మాణ పురోగతిపై ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..

అయితే, విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటును పరిశీలించండి అని కేంద్ర పౌర విమానయాన శాఖకు సూచించారు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవనం డిజైన్లు విభిన్నంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.. విజయవాడ విమానాశ్రయ పనుల పురోగతిపై ఆరా తీశారు.. నిర్దేశిత గడువులోగా టెర్మినల్ భవనం పూర్తి చేయాలని స్పష్టం చేశారు సీఎం నారా చంద్రబాబు నాయుడు.. విజయవాడ, విశాఖ సహా రాష్ట్రంలోని వివిధ ఎయిర్‌పోర్ట్‌ల నుంచి దేశంలోని వివిధ నగరాలకు, అంతర్జాతీయ నగరాలకు కనెక్టివిటీ విషయంలోనూ శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. సీఎం చంద్రబాబు నిర్వహించిన సమీక్ష సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ వర్చువల్‌గా పాల్గొన్నారు..

# విశాఖపట్నం నుంచి అబుదాబికి ఇక ఈజీగా వెళ్లొచ్చు..

### జూన్ 13 నుంచి విమాన సేవలు



ఏపీ ,11 జూన్ (క్రాంతి న్యూస్):ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు కనెక్టివిటీలో మరో ముందడుగు పడింది. విశాఖపట్నం-అబుదాబి మధ్య అంతర్జాతీయ విమాన సేవలు ప్రారంభంకానున్నాయి. ఈ నెల 13 నుంచి ప్రారంభించనున్నట్లు ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రతినిధులు తెలిపారు. విశాఖపట్నం-అబుదాబి మధ్య నడిచే ఈ విమానం సోమ, బుధ, శుక్ర, ఆదివారాల్లో (వారానికి నాలుగు రోజులు).. విశాఖ విమానాశ్రయం నుంచి ఉదయం 9.45 గంటలకు బయల్దేరి వెళుతుందని పేర్కొన్నారు. ఈ విమానం తిరుగు ప్రయాణంలో అబుదాబి నుంచి అదే రోజు మధ్యాహ్నం 2.35 గంటలకు బయల్దేరి విశాఖపట్నంకు చేరుకుంటుందని తెలిపారు.

అలాగే విశాఖపట్నం-భువనేశ్వర్ మధ్య విమాన సర్వీసు జూన్ 15 నుంచి ప్రారంభంకానుంది. ఈ విమానం మధ్యాహ్నం 1.55కి విశాఖపట్నం చేరుకొని తిరిగి 2.25కి భువనేశ్వరకు వెళ్తుంది అన్నారు. ఇటు జూన్ 2 నుంచి విజయవాడ-బెంగళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. మరోవైపు ఇండిగో విమానయాన సంస్థ జులై 2 నుంచి విజయవాడ నుంచి కర్నూలుకు విమాన సర్వీసును ప్రారంభించనుంది. దక్షిణ భారత సేల్స్ డైరెక్టర్ సౌరభ్ సచ్‌దేవా ఈ విషయాన్ని తెలిపారు.

విజయవాడ నుంచి దుబాయ్, సింగపూర్‌లకు కూడా విమాన సర్వీసులు నడపాలని ఏపీ ఛాంబర్స్ కోరింది. గతంలో సింగపూర్‌కు ఇండిగో విమానాలు నడిపినప్పుడు మంచి స్పందన వచ్చిందని ఛాంబర్స్ గుర్తు చేసింది. ఈ మేరకు సౌరభ్ సచ్‌దేవా బృందం ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కర్‌రావుతో సమావేశమైంది. గతంలో ఇండిగో సింగపూర్‌కు విమానాలు నడిపినప్పుడు 80 శాతం సీట్లు నిండాయని గుర్తు చేశారు. దుబాయ్, సింగపూర్‌లకు విమాన సర్వీసులు చాలా అవసరమన్నారు.

ఏపీ నుంచి త్వరలో ప్రారంభంకానున్న ఈ సర్వీసుల ద్వారా ఆంధ్రప్రదేశ్, ఒడిశా మధ్య సంబంధాలు బలోపేతమవుతాయన్నారు పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఈ కొత్త విమాన సర్వీసుల ద్వారా ఏపీ రాజధాని ప్రాంతాన్ని భారతదేశంలో ప్రధాన టెక్ హబ్‌లలో ఒకటైన బెంగళూరుకు అనుసంధానం కావొచ్చు అన్నారు. ఇటు విశాఖ-భువనేశ్వర్ సర్వీసుతో రెండు తూర్పు తీర నగరాల మధ్య వాణిజ్య, పర్యాటక, సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి దోహదపడుతుంది అన్నారు.

# బాబు ఏడాది పాలన అంతా త్రీడి గ్రాఫిక్స్: వైఎస్ షర్మిల



ఏపీ ,11 జూన్ (క్రాంతి న్యూస్):సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాపేనా.. చంద్రబాబు సమాధానం చెప్పాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్. షర్మిల డిమాండ్ చేశారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైందని ఇచ్చిన వాగ్దాలను నిలబెట్టుకోవడం ఉందా లేదా అని ప్రశ్నించారు. వాగ్దానాలను నిలబెట్టుకునే ఉద్దేశ్యం ఉందా లేదా అని నిలదీశారు. కాలయాపన చేస్తూ మళ్లీ ఎన్నికల ముందు, చివరి ఏడాది వాగ్దానాలను అమలు చేసే ఆలోచన ఉందా చంద్రబాబు సమాధానం చెప్పాలని అన్నారు. ఏడాది పాటూ చంద్రబాబు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. సూపర్ సిక్స్‌లో భాగంగా చంద్రబాబు ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేల రూపాయలు ఇస్తామన్నారని గుర్తు చేశారు. ఇంత వరకు ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. తల్లికి వందనం పథకాన్ని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. నలుగురు బిడ్డలు ఉంటే రూ.60 వేలు ఇస్తామన్న చంద్రబాబు ఇంట్లో ఒక్కబిడ్డకు రూ.15వేలు కూడా ఇవ్వలేదని అన్నారు. నిరుద్యోగభృతి ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగభృతి కూడా ఎగ్గొట్టారని విమర్శించారు. ఉచిత బస్ ఇస్తామని చెప్పారని, ఈ చిన్న పథకాన్ని కూడా అమలు చేయలేదని అన్నారు. బాబు ఏడాది పాలన అంతా మళ్లీ త్రీడీ గ్రాఫిక్స్ లా ఉందని విమర్శించారు.

# పీఎస్ఆర్ ఆంజనేయులుకు బిగ్ రిలీఫ్.. మధ్యంతర బెయిల్ మంజూరు



ఏపీ ,11 జూన్ (క్రాంతి న్యూస్):సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ పీఎస్ఆర్ ఆంజనేయులు కు బిగ్ రిలీఫ్ లభించింది. ఏపీపీఎస్సీ అవకతవకల కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులుకు కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. పీఎస్ఆర్ ఆంజనేయులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైబీపీ, గుండె సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. దీనికి సంబంధించిన మెడికల్ రిపోర్టులను పీఎస్ఆర్ ఆంజనేయులు తరుపు న్యాయవాదులు కోర్టుకు సమర్పించారు. ఈ కారణాలతో కోర్టు పీఎస్ఆర్ ఆంజనేయులకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. 14 రోజుల పాటు మధ్యంతర బెయిల్ ఇస్తూ ఆదేశాలిచ్చింది. పీఎస్ఆర్ ఆంజనేయులు ప్రస్తుతం విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో పీఎస్ఆర్ ఆంజనేయులును హైదరాబాద్ తరలించనున్నారు.

మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు, నిధుల దుర్వినియోగం కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులును పోలీసులు అరెస్ట్ చేశారు. పీఎస్ఆర్ ఆంజనేయులు గతంలో ఏపీపీఎస్సీ కార్యదర్శిగా పనిచేశారు. ఆ సమయంలో జరిగిన గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు మొదటి నిందితుడిగా ఉన్నారు. దీంతో పీఎస్ఆర్ ఆంజనేయులును అరెస్ట్ చేయగా.. కోర్టు రిమాండ్ విధించింది. ప్రస్తుతం ఆయన రిమాండ్‌లో ఉన్నారు. అయితే అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతూ ఉండటంతో మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు.

పీఎస్ఆర్ ఆంజనేయులు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు విచారించింది. విచారణ సందర్భంగా పీఎస్ఆర్ ఆంజనేయులు దర్యాప్తునకు సహకరించడం లేదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ హైకోర్టు దృష్టికి తెచ్చారు. పోలీస్ కస్టడీలో విచారిస్తున్న సమయంలో విచారణాధికారులపై కోపం ప్రదర్శిస్తున్నారని కోర్టుకు తెలిపారు. ప్రతి దానికీ నేనే బాధ్యుణ్నా అని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ ప్లేసులో మాన్యువల్ మూల్యాంకనం నిర్వహించారని కోర్టుకు తెలిపారు.

మరోవైపు పీఎస్ఆర్ ఆంజనేయులు తరుఫున వాదనలు వినిపించిన న్యాయవాది.. ప్రైవేట్ ప్లేసులో మాన్యువల్ మూల్యాంకనం జరగలేదని తెలిపారు. డిజిటల్ మూల్యాంకనంలో తప్పులు ఏమైనా జరిగాయా అనే దానిపై జవాబుపత్రాల పరిశీలన మాత్రమే జరిగిందని కోర్టుకు వివరించారు. కొవిడ్ పరిస్థితుల కారణంగా హాయ్‌ల్యాండ్‌లో మూల్యాంకనం చేయాలని అప్పట్లో ఏపీపీఎస్సీ నిర్ణయించిందన్నారు. ఈ కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు నెలరోజులపై నుంచి జైలులో ఉన్నారని.. పోలీస్ కస్టడీ కూడా ముగిసిందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా బెయిల్ ఇవ్వాలని కోరగా.. గత శుక్రవారం హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

# ఏపీలో నౌకా నిర్మాణ కేంద్రం.. రూ.3500 కోట్లతో.. ఆ జిల్లాలోనే!



ఏపీ ,11 జూన్ (క్రాంతి న్యూస్):ఏపీలోని టీడీపీ కూటమి ప్రభుత్వం పారిశ్రామిక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. నియోజకవర్గాలలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుతో పాటుగా పలుచోట్ల ఇండస్ట్రియల్ పార్కులు నెలకొల్పి స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగానే తిరుపతి జిల్లాలో నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. తిరుపతి జిల్లాలోని వాకాడు మండలం తూపిలిపాలెం వద్ద కేంద్ర ప్రభుత్వం సహకారంతో నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేయనుంది రాష్ట్ర ప్రభుత్వం. రూ.3500 కోట్లతో నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. ఇందులో షిప్ బిల్డింగ్, మరమ్మతులు వంటి పనులు చేపట్టనున్నారు.

మరోవైపు నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు కోసం భూమిని పరిశీలిస్తున్నారు. స్థానిక రెవెన్యూ యంత్రాంగం భూములను పరిశీలిస్తోంది. అయితే నౌకా నిర్మాణ కేంద్రం కోసం 2,700 ఎకరాలు అవసరమని తొలుత భావించారు. అయితే తాజాగా 2,300 ఎకరాలు భూమిని గుర్తించాలని స్థానిక యంత్రాంగానికి ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. వాకాడు మండలంలోని వాలమేడు, వాగర్రు, పామంజి రెవెన్యూ గ్రామాల పరిధిలో భూమిని అధికారులు ఇప్పటికే గుర్తించారు.

తూపిలిపాలెం తీరం వెంట ఉన్న భూములు ఈ నౌకా నిర్మాణ కేంద్రానికి అనువుగా ఉంటాయని అధికారులు భావిస్తున్నారు. నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటుతో ప్రత్యక్షంగా 5000 మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి లభిస్తుందని అధికారులు చెప్తున్నారు. అలాగే నౌకా నిర్మాణ కేంద్రంతో పాటుగా అదనంగా మరో 26 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం భావిస్తోంది.

మరోవైపు రాష్ట్రానికి పరిశ్రమలను ఆకర్షించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే కంపెనీలకు ప్రోత్సాహకాలు, భూముల కేటాయింపులతో పాటుగా వేగంగా అనుమతులు మంజూరు చేసే పనిలో ఉంది. అలాగే రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ.. అంటే 175 నియోజకవర్గాలలోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇప్పటికే కొన్నిచోట్ల ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయగా.. మరికొన్ని చోట్ల శంకుస్థాపనలు జరిగాయి.

# మంత్రి లోకేశ్ సమక్షంలో కీలక ఒప్పందాలు



ఏపీ ,11 జూన్ (క్రాంతి న్యూస్):ఏపీకి పెట్టుబడులు రాబట్టేందుకు కూటమి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులకు అనువైన పరిస్థితులు ఉన్నాయంటూ ఆయా కంపెనీలకు వివరిస్తూ ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. దీంతో ఇప్పటికే కొన్ని కంపెనీలు సుముఖత చూపాయి. కంపెనీల ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరికొన్ని కంపెనీలు త్వరలో వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. తాజాగా ప్రభుత్వంతో రెండు కంపెనీలు ఒప్పందం చేసుకున్నాయి.

మరోవైపు యువతకు ఉపాధే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సైయెంట్ ఫౌండేషన్, AICTE సంస్థలు రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో ఆయా కంపెనీల ప్రతినిధులతో మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. యువతలో వ్యాపార నైపుణ్యంతో పాటు స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ఈ సంస్థలు సహకారం అందించనున్నాయి. అలాగే మంత్రి నారా లోకేష్ సమక్షంలో APSS DC అవగాహన ఒప్పందం కూడా కుదిరింది.

# ఏపీలో మరో 5రోజులు వర్షాలు..



ఏపీ ,11 జూన్ (క్రాంతి న్యూస్):ఏపీలో వాతావరణం పూర్తిగా మారిపోయింది. గత కొద్దిరోజులుగా ఎండలతో మండిపోగా ప్రస్తుతం వాతావరణం చల్లబడింది. చాలా ప్రాంతాల్లో వర్షాలు మొదలయ్యాయి.ఇక రాష్ట్రంలో మరో ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరిత ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నట్టు పేర్కొంది. బాపట్ల, కృష్ణా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించింది.

మన క్రాంతి KR TV ఇది వాస్తవ పత్రిక...
గురువారం 12 జూన్ 2025

## కొత్తగూడెం రైతుబజార్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు అడ్డుకున్న సింగరేణి అధికారులు



భద్రాద్రి కొత్తగూడెం ,11 జూన్ (క్రాంతి న్యూస్ ): కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని రైతు బజార్ ప్రాంతంలోని సింగరేణి భూమిలో అనుమతులు లేకుండానే కొంతమంది కూరగాయల వ్యాపారస్తులు అక్రమంగా నిర్మాణ పనులు ప్రారంభించిన ఘటన చోటుచేసుకుంది. జేసీబీ సహాయంతో త్రవ్వకాలు మొదలుపెట్టగా, సింగరేణి ఎస్టేట్ శాఖ మరియు సెక్యూరిటీ విభాగం సిబ్బంది వెంటనే స్పందించి పనులను నిలిపివేశారు. ఈ సందర్భంగా ఎస్టేట్ అధికారులు సంబంధిత వ్యాపారస్తులతో మాట్లాడి, సింగరేణి భూమిలో ఎటువంటి నిర్మాణమైనా ఎస్టేట్ అధికారుల ముందస్తు అనుమతి తీసుకున్న తర్వాతే ప్రారంభించాలన్న సూచనలు ఇచ్చారు. లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే ప్రారంభించిన అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఎస్టేట్ అధికారులు మోహన్ రావు, సర్వేశ్, శ్రీనివాస్, భువనేశ్వరి, అలాగే ఎస్ %డ% పిసి విభాగానికి చెందిన జూనియర్ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, జమేదార్ భాస్కర్ రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు

జైనూర్,11 జూన్ (క్రాంతి న్యూస్ ): ప్రతినిధి జైనూర్ మండల భూసేమేట గ్రామం లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ తక్షశిల తెలిపారు. ఆసక్తిగల ఎస్టీ విద్యార్థులు ఈ నెల 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. SSC లో పొందిన మార్కుల మార్క మెరిట్ ప్రాతిపదికన సీట్ ఇవ్వబడును. ప్రవేశానికి సంబంధిత ధ్రువపత్రాలను కళాశాలలో అందజేయాలన్నారు.




## పట్నాపూర్ గ్రామంలో పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



జైనూర్,11 జూన్ (క్రాంతి న్యూస్ ): జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామంలో పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు జైనూర్ ఎస్ ఐ రవికుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాలు నాటకుండా జాగ్రత్త పాటించాలి యువకులు మద్యానికి బానిస అవుతున్నారు యువకులు ఎక్కువగా మద్యానికి చెడు అలవాట్లకు బానిసయ్యారు మీ పిల్లలకు బడికి పంపాలి మంచి విద్య చదివి మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెల్పారు ఎవరు కూడా అనుమతి లేని గడ్డి మందు వడవద్దు అని రైతులకు తెల్పారు ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ వైజునాథ్ జగన్నాథ్ రావు సుదర్శన్ మహేష్ లతిబ్ రఘునాథ్ తదితరులు ఉన్నారు.

## క్షయ రహిత భారత్ ధ్యేయమే లక్ష్యంగా నడుం బిగించాలి



గార్ల,11 జూన్ (క్రాంతి న్యూస్ ): టిబి ముక్త్ భారత్ ( క్షయ రహిత భారత్ ) ధ్యేయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ప్రభుత్వ వైద్య నోడల్ అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ పిలుపునిచ్చారు.మండల పరిధిలోని ముల్కనూర్ లో టిబి ముక్త్ భారత్ అభియాన్ క్యాంపును నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ.... భారతదేశంలో టీబీని అంతం చేయాలని ఇందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు.సరైన ఆహారపు అలవాట్లను పాటించడం ద్వారా మద్యం,ధూమపానం వంటి వివిధ రకాల వ్యసనాలకు దూరంగా ఉండటం ద్వారా టీబి వ్యాధులను నివారించవచ్చు అన్నారు.టిబి వ్యాధి బారిన పడిన ప్రజలకు ఉచిత రోగ నిర్ధారణ,ఉచిత మందులు మరియు ఇతర సహాయాన్ని అందించడానికి ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తుందని తెలిపారు.క్షయ టిబి సోకిన తరువాత కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవశ్యకతను ఆయన వివరించారు.ముఖ్యంగా 60 సంవత్సరాల పైబడిన వారు దగ్గు,దుమ్ము,ఎయిడ్స్,క్షయ, డయాబెటిస్,ఆల్కహాల్ తీసుకోవడం వంటి వారిని గుర్తించి పరీక్షలు చేయించుటకు అందరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, శివకుమార్,జయరాం,ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్ లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంలో లింగ సమానత్వాన్ని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంపై వర్క్‌షాప్

### భద్రాద్రి కొత్తగూడెంలో 'లింగ-సున్నితమైన ఆరోగ్య సంరక్షణ'పై చర్చ



భద్రాద్రి కొత్తగూడెం ,11 జూన్ (క్రాంతి న్యూస్ ): భద్రాద్రి కొత్తగూడెంలో "ఉత్తర తెలంగాణ గిరిజన జిల్లాల్లో భాగస్వామ్య కార్యాచరణ పరిశోధన ద్వారా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడం" అనే ప్రాజెక్ట్‌లో భాగంగా ఆరోగ్య వ్యవస్థలో లింగాన్ని ప్రధాన స్రవంతిగా తీసుకురావడంపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించబడింది. ఈ వర్క్‌షాప్‌ను ముంబై టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ నుండి ప్రొఫెసర్ డాక్టర్ శివకామి ముత్తుసామి, హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ వరలక్ష్మి కలిసి నడిపించారు. కార్యక్రమంలో లింగ అవగాహన, ఆరోగ్య సేవల డెలివరీలో గల అపరిత్యక్ష పక్షపాతాలు, క్లినికల్ మరియు కమ్యూనిటీ సెట్టింగ్‌లలో లింగ నిబంధనల ప్రాధాన్యతపై విశ్లేషణాత్మక సెషన్లు నిర్వహించారు. ఇంటరాక్టివ్ పద్ధతులుగా "పవర్ వాక్", చర్చలు, చిన్న సమూహాల చర్చలు, సామూహిక కార్యకలాపాలు వంటివి వాడి పాల్గొనేవారిలో లోతైన అవగాహన కలిగించేలా నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణలో లింగ సమానత్వం ఎలా ప్రభావితం చేస్తుందనే దానిపై బలమైన చర్చలు జరిగాయి. జిల్లా వైద్య %డ% ఆరోగ్య అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ఫెసిలిటేటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. లింగ సమానత్వాన్ని ప్రజారోగ్య వ్యవస్థలో భాగం చేయడం అత్యంత అవసరమని హైలైట్ చేశారు. ఈ వర్క్‌షాప్‌లో డిప్యూటీ డి ఎం %డ% హెచ్ ఒ లు, జిల్లా ప్రోగ్రామ్ అధికారి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , ఆరోగ్య మరియు వెల్నెస్ కేంద్రాల నుండి వైద్య అధికారులు, కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వైద్యులు, స్వదేశీ అభివృద్ధి సంస్థ బృందం సభ్యులు, స్టాఫ్ నర్సులు, ఎ ఎన్ ఎం లు, సి హెచ్ డబ్ల్యూ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డాక్టర్ కృష్ణారెడ్డి (సి ఈ ఒ), డాక్టర్ శ్రీకాంత్ కలస్కర్ (టెక్నికల్ హెడ్), డాక్టర్ చిల్లు చంద్రన్ (టెక్నికల్ స్పెషలిస్ట్), సుష్మ, జి. విజయ్ (సీనియర్ రీసెర్చ్ అసోసియేట్), డాక్టర్ సౌజన్య, భవాని, ఆయేషాలు కలసిన అఫర్డబుల్ క్వాలిటీ హెల్త్ ప్రాజెక్ట్ బృందం సమర్థవంతంగా నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ మరియు ఇండిజీనస్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ నేతృత్వంలోని సహకార యత్నం ద్వారా గిరిజన ప్రాంతాల్లో లింగ సమానత్వానికి ప్రాతినిధ్యం వహిస్తూ సమగ్ర ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను అభివృద్ధి చేసే దిశగా ఒక కీలక ముందడుగుగా నిలిచింది.

## నల్లకుంట చెరువుకు మెట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



చెన్నరావుపెట,11 జూన్ (క్రాంతి న్యూస్ ): చెన్నారావుపేట మండలం ఉప్పర పెల్లి గ్రామంలో నల్లకుంట చెరువుకు మెట్ల సౌకర్యం కల్పించాలని గ్రామస్థుల వినతి మేరకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేసి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో వీరి వెంట పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ వేముల సాంబయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ లుటి సిద్దేన రమేష్ తప్పేట రమేష్ గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు వట్టే తిరుపతి రెడ్డి నాయకులు నరేందర్ రెడ్డి మహేందర్ రెడ్డి యువ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా గోవిందు నాగరాజు

చెన్నరావుపెట,11 జూన్ (క్రాంతి న్యూస్ ): అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామానికి చెందిన గోవిందు నాగరాజు ఎన్నికైనట్టు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం సౌత్ చైర్మన్ సయ్యద్ కాజిమ్ అలీ హష్మీ తెలిపారు ఈ సందర్భంగా గోవింద్ నాగరాజు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని నా మీద నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా గోవిందు నాగరాజు గారికి స్నేహితులతో పాటు పలువురు అభినందనలు తెలిపారు


International Human Rights Organization
In Co-Operation with The United Nations & Affiliated to International Bar Association

Mr. Syed Kazim Ali Hashmi
Chairman South

IHRO/IND/APPT/2025/035

Date: 04/04/2025

Appointment Letter

Dear Govindu Nagaraju
Mob : +91 9849960141

The South Chairman of International Human Rights organization (IHRO) takes immense pleasure to appoint you as a State Secretary - Telangana for the period of one year (till 03 April 2026). This is an honorary position.

We hope that with your background, experience and expertise you would justify your job and responsibilities with honesty and dignity for the best interest of humanity. We welcome you to the IHRO fraternity and look forward to a long and fruitful collaboration with you.

With Best Wishes.

Syed Kazim Ali Hashmi
South Chairman – IHRO.



## మహిళల భద్రతపై అవగాహన కొత్తగూడెంలో షీ టీం కార్యక్రమం




భద్రాద్రి కొత్తగూడెం ,11 జూన్ (క్రాంతి న్యూస్ ): మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్.పీ రోహిత్ రాజు, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు, మంగళవారం కొత్తగూడెం సి ఎం ఆర్ షాపింగ్ మాల్ లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి షీ టీం ఎస్.ఐ. రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ "మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన షీ టీం ఏ సమయంలోనైనా, ఎక్కడైనా మహిళలపై అసభ్య ప్రవర్తన చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని" స్పష్టం చేశారు.రాగింగ్, ఈవ్ టీజింగ్, ఫాలోయింగ్, అశ్లీల వ్యాఖ్యలు, తప్పు మెసేజులు, సోషల్ మీడియాలో ఇబ్బందులు. వంటివి చేసిన వారి పట్ల శీఘ్ర చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని కోరారు. ఫిర్యాదుల కోసం కొత్తగూడెం షీ టీం హెల్ప్‌లైన్ నంబర్ %-% 8712682131 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎం ఆర్ మాల్ సూపర్‌వైజర్ సతీష్, హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, కానిస్టేబుల్ రాంబాబు, హోం గార్డ్ వెంకటేశ్వర్లు, మరియు షాపింగ్ మాల్ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## బురదమయంగా మారిన రోడ్డు

### ఇబ్బందులు పడుతున్నారు గిరిజన గ్రామాల ప్రజలు ప్రతి రోజూ భయానక కష్టాలతో జీవన ప్రయాణం పట్టించుకోని జిల్లా అధికారులు



జైనూర్,11 జూన్ (క్రాంతి న్యూస్ ): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని చింతకర్ర తాడిగూడ కిషన్ నాయక్ తండా లోద్దీగూడ గ్రామానికి వెళ్లి ప్రధాన రహదారి బురదమయంగా పెద్ద పెద్ద గుంతల రాళ్లు మారింది ఆదివాసీ గ్రామాలైన అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసులు తమ గ్రామాలకు వెళ్ళాలంటే నరకయాతన అనుభవిస్తున్నామని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కెరామెరి ఘాట్ సెషన్ నుంచి తాడిగూడ చింతకర్ర కిషన్ నాయక్ తండా గ్రామానికి వెళ్ళాలంటే రోడ్డు పూర్తిగా బురదతో నిండిపోయి ఉండటంతో అత్యవసర సమయంలో అంబులెన్స్ వేళ్ళు లేని పరిస్థితి ఉందని నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు వెంటనే అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కిషన్ నాయక్ తండా గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.



## బాల కార్మిక నిర్మూలన దినోత్సవం వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు చేతులు మీదుగా

మేడ్చల్ మల్కాజ్గిరి,11 జూన్ (క్రాంతి న్యూస్ ): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ రేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు గారి చేతుల మీదుగా బాల కార్మిక నిర్మూలన దినోత్సవం 12 2025 సందర్భంగా గోడ పత్రిక పోస్టర్ని రిలీజ్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి జిల్లా సంక్షేమ అధికారి అయినటువంటి శారద మరియు బాల రక్షక భవన్ కోఆర్డినేటర్ తిరుమలాదేవి జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రేణుక, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, మరియు సిబ్బంది ప్రత్యేక దత్తత ఏజెన్సీ మేనేజర్ అరుణ్ జంజల్, సతీష్ ఓ ఆర్ డబ్ల్యు యొక్క కార్యక్రమంలో పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.



# మీకు పాదాల వాపులు ఉన్నాయా..? ఇలా తగ్గించుకోవచ్చు..!

హెల్త్ న్యూస్,11 జూన్ ( క్రాంతి న్యూస్ ): వయస్సు పెరుగుతున్న కొద్దీ చాలా మందికి అనేక అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. ఇది సహజమే. ఇలాంటి అనారోగ్య సమస్యల్లో ఎడిమా కూడా ఒకటి. పాదాల వాపులనే ఎడిమా అంటారు. ఈ సమస్య వస్తే పాదం మొత్తం వాపులకు గురవుతుంది. వేలితో నొక్కితే సొట్ట పడుతుంది. పాదాలలో నీరు చేరడం వల్ల ఇలా అవుతుంది. ఎడిమా అనేది వయస్సు మీద పడిన వారికి మాత్రమే కాదు, ప్రస్తుతం చాలా మందికి వస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. నిత్యం గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేయడం, ఒకే చోట ఎక్కువ సేపు నిలబడి ఉండడం, గర్భిణీలకు, అధిక బరువు ఉన్నవారికి, ఉప్పును అధికంగా తీసుకునే వారికి, పలు రకాల మందులను దీర్ఘకాలంగా వాడేవారికి, చిన్నపాటి గాయాలు అయినవారికి, వేడి వాతావరణంలో ఉండే వారికి, స్త్రీలకు రుతు సమయంలో ఇలా పాదాల వాపులు వస్తుంటాయి.

**ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త..**

పాదాల వాపులు ఆందోళన చెందాల్సిన పనిలేదు. పలు రకాల ఇంటి చిట్కాలను పాటిస్తే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అయితే వాపులు ఎంతకీ తగ్గకుండా అంతకంతకూ విపరీతమైన నొప్పి వస్తుంటే మాత్రం కచ్చితంగా డాక్టర్ ను సంప్రదించాలి. వాపుల దగ్గర ఎరుపుదనం ఉన్నా, దురదలు వస్తున్నా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురైనా, చర్మం రంగు మారినా వెంటనే డాక్టర్‌ను కలవాల్సి ఉంటుంది. లేదంటే ప్రాణాపాయ పరిస్థితులకు దారి తీసే ప్రమాదం ఉంటుంది. సాధారణ పాదాల వాపులు అయితే ఇంటి చిట్కాలను పాటిస్తే సరిపోతుంది. పాదాల వాపులు ఉన్నవారు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలి. పాదాల కింద దిండును ఎత్తుగా పెట్టి విశ్రాంతి తీసుకోవాలి.



ఉన్నవారు కూర్చుని పనిచేసే వారు ప్రతి 30 నిమిషాలకు ఒకసారి 5 నిమిషాల పాటు బ్రేక్ తీసుకోవాలి. అదే నిలబడి ఉండేవారు కూర్చునేందుకు ప్రయత్నించాలి.

**ఈ చిట్కాలు పాటించాలి..**

సగం బకెట్‌లో గోరు వెచ్చని నీటిని తీసుకుని అందులో కాస్త ఎప్సమ్ సాల్ట్ వేసి కలిపి ఆ నీటిలో పాదాలు మునిగేలా ఉంచాలి. ఇలా 15 నుంచి 20 నిమిషాల పాటు ఉంచితే పాదాల వాపులు వెంటనే తగ్గిపోతాయి. నొప్పి నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఎప్సమ్ సాల్ట్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి వాపులు, నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. డయాబెటిస్ ఉన్నవారు లేదా పాదాలు, కాళ్లపై పుండ్లు ఉన్నవారు ఈ చిట్కాను పాటించకూడదు. అలాగే మార్కెట్‌లో సర్జికల్ మెడికల్ దుకాణాల్లో కంప్రెషన్ సాక్స్ లభిస్తాయి. వాటిని తెచ్చి ధరిస్తున్నా ఉపశమనం లభిస్తుంది. ఆహారంలో ఉప్పు తీసుకోవడాన్ని తగ్గించాలి. ఉప్పులో ఉండే సోడియం శరీరంలో అధికంగా చేరితే నీళ్లను ఎక్కువగా నిల్వ ఉండేలా చేస్తుంది. దీంతో పాదాల వాపులు వస్తాయి. కిడ్నీలపై భారం కూడా పడుతుంది. కనుక ఉప్పు వాడకాన్ని గణనీయంగా తగ్గించాలి.

**ఆహారం కూడా ముఖ్యమే..**

పాదాల వాపులు ఉన్నవారు నీళ్లను అధికంగా తాగాలి. దీంతో శరీరంలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ సమస్య ఉన్నవారు తేలికపాటి వ్యాయామాలు చేస్తుండాలి. దీంతో రక్త సరఫరా మెరుగు పడి వాపులు తగ్గుతాయి. అలాగే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కూడా ఎడిమా సమస్య తగ్గుతుంది. కీరదోస, పుచ్చకాయ, కొత్తమీర రసం, అల్లం రసం, స్ట్రాబెర్రీలు, చెర్రీలు, విటమిన్ సి అధికంగా ఉండే పండ్లను తింటుండాలి. యాపిల్ సైడర్ వెనిగర్ కూడా బాగానే పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి రోజుకు ఒకటి లేదా రెండు సార్లు తాగుతున్నా కూడా పాదాల వాపులు తగ్గిపోతాయి. యాపిల్ సైడర్ వెనిగర్‌ను దంతాలకు తగలకుండా తీసుకోవాలి. లేదంటే దంతాలపై ఉండే ఎనామిల్ దెబ్బ తింటుంది. ఇలా పలు ఇంటి చిట్కాలను, సూచనలను పాటిస్తుంటే పాదాల వాపులను తగ్గించుకోవచ్చు.

# తేనెలో ఊరబెట్టిన ఉసిరికాయలు పరగడుపున తింటే?



హెల్త్ న్యూస్,11 జూన్ ( క్రాంతి న్యూస్ ): తేనె. దీనివల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు ఉన్న సంగతి తెలిసిందే. అలాగే ఉసిరి కాయల వల్ల కూడా అనేక రకాల ఆరోగ్యకరమైన ఫలితాలు లభిస్తాయి. ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.

నీడలో ఆరబెట్టిన ఉసిరికాయలను తేనెలో ఊరబెట్టి వాటిని ఉదయాన్నే పరగడుపున తీసుకోవాలి. ఇలా తేనె, ఉసిరికాయ మిశ్రమాన్ని తయారుచేసి తీసుకోవడం వల్ల లివర్ సమస్యలు దూరమవుతాయి.జాండిస్ వంటి వ్యాధులు ఉంటే అవి త్వరగా నయం అవుతాయి.శరీరంలో ఉన్న వ్యర్థ పదార్థాలను బయటికి పంపడంలో లివర్ మరింత చురుగ్గా పనిచేస్తుంది.తేనె, ఉసిరి మిశ్రమాన్ని క్రమం తప్పకుండా తీసుకుంటుంటే చర్మపు ముడతలు తగ్గి యవ్వనంగా కనిపిస్తుంది. తేనె, ఉసిరి మిశ్రమం తీసుకుంటుంటే ఆస్తమా నుంచి ఉపశమనం లభిస్తుంది.తేనె, ఉసిరితో దగ్గు, జలుబు, గొంతు ఇన్‌ఫెక్షన్ వంటి వ్యాధులు నయమవుతాయి. తేనె, ఉసిరి మిశ్రమం వల్ల శరీరంలో ఉన్న కొవ్వు కరిగి అధికంగా ఉన్న బరువు తగ్గుతారు.

# గట్ హెల్త్ బాగుండాలంటే.. ఇవి తినాల్సిందే..!

హెల్త్ న్యూస్,11 జూన్ ( క్రాంతి న్యూస్ ): మన శరీరంలోని జీర్ణవ్యవస్థలో రకరకాల సూక్ష్మజీవులు ఉంటాయి. వీటిలో బాక్టీరియా, ఫంగస్, వైరస్ లాంటి జీవులు ఉంటాయి. ఈ సూక్ష్మజీవుల సముదాయాన్ని గట్ మైక్రోబయోమ్ అని పిలుస్తారు. వీటి సమతుల్యత పేగు ఆరోగ్యానికి చాలా అవసరం. ఇది బలహీనపడితే జీర్ణ సంబంధిత సమస్యలతో పాటు, మానసిక సమస్యలకూ దారితీస్తుంది.



ఆరోగ్యంగా ఉన్న పేగు ప్రతిదాన్నీ సమర్థంగా జీర్ణిస్తుంది. శక్తివంతమైన పోషకాలను శరీరానికి అందించి మలాన్ని బయటకు పంపే పనిలో కీలకంగా పనిచేస్తుంది. అలాగే మన శరీరంలో హార్మోన్ల సమతుల్యతకు అవసరమైన సెరోటొనిన్ అనే నరాల రసాయనం కూడా పేగులే ఉత్పత్తి చేస్తాయి. అందుకే పేగులను రెండవ మెదడు అని కూడా అంటారు. పేగుల ఆరోగ్యం బాగాలేకపోతే గుండె సంబంధిత సమస్యలు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులు రావడానికి అవకాశం ఉంటుంది.

పేగు ఆరోగ్యాన్ని కాపాడేందుకు తినాల్సిన ముఖ్యమైన ఆహారాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

ముందురోజు వండిన అన్నాన్ని నీటిలో నానబెట్టి రాత్రంతా ఉంచి మరునాడు తినడం. ఇలా చేయడం వల్ల ఆ అన్నంలో సహజంగా ప్రోబయోటిక్స్ ఏర్పడతాయి. ఈ ఆహారం పేగులోని మంచి బాక్టీరియాను పెంపొందించడానికి సహాయపడుతుంది. దీన్ని తరచుగా తీసుకుంటే పేగు వ్యవస్థ బలపడుతుంది.

మజ్జిగలో దాగిన ఆరోగ్య రహస్యాలు చాలా ఉంటాయి. పెరుగు నుంచి వెన్న తీసేసిన తర్వాత మిగిలేది మజ్జిగ. ఇది జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే లాక్టోబాసిలస్ అనే బాక్టీరియా మన పేగులకు ఆరోగ్యాన్ని అందిస్తుంది. ఇది శరీర వేడిని తగ్గిస్తుంది, శరీరాన్ని చల్లబరుస్తుంది.

ఆరోరూట్ కంద.. ఇది పసుపు రంగులో ఉండే ఒక రకమైన కందమూలం. దీని ముద్దను కంజీలా తయారు చేసి తాగడం ద్వారా జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. ఇది తేలికగా జీర్ణమయ్యే పదార్థం కావడంతో పేగులు బలపడటానికి సహాయపడుతుంది. ఇది శరీరానికి తేలికగా శక్తిని అందిస్తుంది.

ఈ మూడు ఆహారాలను మన రోజువారీ జీవితంలో భాగం చేసుకుంటే పేగులలో ఉన్న చెడు బాక్టీరియా తగ్గి మంచి సూక్ష్మజీవులు పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో పేగులు పూర్తిగా శుభ్రం అవుతాయి. జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. దీర్ఘకాలికంగా చూస్తే ఇది శరీర ఆరోగ్యాన్ని మొత్తం మెరుగుపరిచే ప్రక్రియ అవుతుంది. ఈ చిన్న చిన్న మార్పులతో మన శరీరాన్ని, పేగులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.



క్రాంతి
గురువారం 12 జూన్ 2025

# క్రీడలు

epaper.krtvnews.com



## పది రోజులు తిరక్కుండానే మరో జట్టును ఫైనల్‌కు చేర్చిన శ్రేయస్ అయ్యర్

స్పోర్ట్స్ న్యూస్,11 జూన్ (క్రాంతి న్యూస్ ) తాజాగా ముగిసిన ఐపీఎల్ 2025 సీజన్‌లో :టీమిండియా స్టార్ క్రికెటర్ శ్రేయస్ అయ్యర్‌కు తాను కెప్టెన్సీ వహించే జట్లను అలవోకగా ఫైనల్‌కు చేర్చడం అలవాటుగా మారింది. జూన్ 1న ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్స్‌కు చేర్చిన శ్రేయస్.. పది రోజులు కూడా తిరక్కుండానే మరో జట్టును ఫైనల్‌కు చేర్చాడు.



ముంబై టీ20 లీగ్ 2025లో జూన్ 10 జరిగిన రెండో సెమీఫైనల్లో శ్రేయస్ సారథ్యం వహించిన సోబో ముంబై ఫాల్కన్స్ నమో బాంద్రా బ్లాస్టర్స్‌ను మట్టికరిపించి ఫైనల్‌కు చేరింది.

ఏడాది కాలంలో శ్రేయస్ తాను సారథ్యం వహించిన జట్లను ఫైనల్స్‌కు చేర్చడం ఇది నాలుగో సారి. 2024 ఐపీఎల్‌తో మొదలైన శ్రేయస్ కెప్టెన్సీ జైత్రయాత్ర ప్రస్తుతం జరుగుతున్న ముంబై టీ20 లీగ్ వరకు కొనసాగింది.

2024 ఐపీఎల్‌లో కేకేఆర్‌ను ఛాంపియన్‌గా నిలిపిన శ్రేయస్.. ఆతర్వాత ముంబైకు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని అందించాడు. తాజాగా ముగిసిన ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్‌ను ఫైనల్స్‌కు చేర్చిన శ్రేయస్ తృటిలో టైటిల్ మిస్ కావడంతో రన్నరప్‌తో సరిపెట్టుకున్నాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లోనే పంజాబ్ కింగ్స్ సారథ్య బాధ్యతలు చేపట్టిన శ్రేయస్ ఆ జట్టును 11 ఏళ్ల తర్వాత ఫైనల్‌కు చేర్చాడు.

శ్రేయస్ తన జట్లను ఫైనల్స్‌కు చేర్చిన గత నాలుగు సందర్భాల్లో వ్యక్తిగతంగానూ రాణించాడు. ఐపీఎల్ 2024లో కేకేఆర్‌ను ఛాంపియన్‌గా నిలిపిన సందర్భంలో 15 మ్యాచ్‌ల్లో 39 సగటున, 146.86 స్ట్రయిక్‌రేట్‌తో 2 హాఫ్ సెంచరీల సాయంతో 351 పరుగులు చేశాడు.

అనంతరం ముంబైకు ముస్తాక్ అలీ ట్రోఫీ అందించిన సందర్భంలో 188.52 స్ట్రయిక్‌రేట్‌తో 345 పరుగులు సాధించాడు. 175.07 స్ట్రయిక్‌రేట్‌తో 604 పరుగులు సాధించాడు. ముంబై టీ20 లీగ్‌లోకి ఆలస్యంగా అడుగుపెట్టిన శ్రేయస్ ఈ లీగ్‌లో ఫామ్‌ను ప్రదర్శించాల్సి ఉంది.

చరిత్ర సృష్టించాడు

తాజాగా ముగిసిన ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్స్‌కు చేర్చడం ద్వారా శ్రేయస్ అయ్యర్ చరిత్ర సృష్టించాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో మూడు వేర్వేరు జట్లను ఫైనల్స్‌కు చేర్చిన తొలి కెప్టెన్‌గా రికార్డు నెలకొల్పాడు. శ్రేయస్ తన సారథ్యంలో 2019లో ఢిల్లీని, 2024లో కేకేఆర్‌ను, 2025లో పంజాబ్‌ను ఫైనల్స్‌కు చేర్చాడు.

ముంబై టీ20 లీగ్ సెమీఫైనల్ విషయానికొస్తే.. నిన్న జరిగిన మ్యాచ్‌లో శ్రేయస్ సారథ్యంలోని సోబో ముంబై ఫాల్కన్స్ నమో బాంద్రా బ్లాస్టర్స్‌పై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బ్లాస్టర్స్ 130 పరుగులకు ఆలౌట్ కాగా.. శ్రేయస్ జట్టు 14.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది.

ఈ మ్యాచ్‌లో శ్రేయస్ వ్యక్తిగతంగా రాణించనప్పటికీ (1) తన జట్టును విజయవంతంగా ఫైనల్స్‌కు చేర్చాడు. రేపు జరుగబోయే ఫైనల్స్‌లో శ్రేయస్ జట్టు సిద్దేశ్ లాడ్ నేతృత్వంలోని ముంబై సౌత్ సెంట్రల్ మరాఠా రాయల్స్‌తో అమీతుమీ తేల్చుకుంటుంది. శ్రేయస్ ఈ టైటిల్‌ను కూడా సాధిస్తే కెప్టెన్‌గా అతనికి తిరుగే ఉండదు.

## కౌంటీలకు రుతురాజ్ గైక్వాడ్

స్పోర్ట్స్ న్యూస్,11 జూన్ ( క్రాంతి న్యూస్ ): భారత బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ ఇంగ్లండ్‌లో కౌంటీ క్రికెట్ ఆడనున్నాడు. యార్క్‌షైర్ తరఫున అతను డివిజన్-1 కౌంటీ చాంపియన్‌షిప్‌తో పాటు వన్డే కప్‌లో ఆడతాడని తెలిసింది. వచ్చేనెల సర్రే జట్టుతో జరిగే మ్యాచ్ నుంచి సీజన్ ముగిసేదాకా జట్టుకు అందుబాటులో ఉంటాడని యార్క్‌షైర్ కౌంటీ జట్టు తెలిపింది. ఈ 28 ఏళ్ల టాపార్డర్ బ్యాటర్ ప్రస్తుతం ఇంగ్లండ్‌లోనే ఉన్నాడు. ఇంగ్లండ్ పర్యటనకు వచ్చిన భారత్ 'ఎ' జట్టులో సభ్యుడైన గైక్వాడ్‌కు రెండు అనధికారిక టెస్టుల్లోనూ ఆడే అవకాశమైతే రాలేదు.



ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన ఆ రెండు టెస్టులు 'డ్రా'గానే ముగిశాయి. ఇక 13 నుంచి 16 వరకు బెకెన్‌హామ్‌లో భారత సీనియర్ జట్టుతో జరిగే నాలుగు రోజుల వార్మప్ మ్యాచ్‌లో భారత్ 'ఎ' ఆడనుంది. ఇందులోనైనా రుతురాజ్‌కు అవకాశం లభిస్తుందేమో చూడాలి. ఐపీఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్, రంజీల్లో మహారాష్ట్ర జట్టు కెప్టెన్ కూడా అయిన రుతురాజ్ గైక్వాడ్ ఇప్పటి వరకు టీమిండియా తరఫున ఆరు వన్డేలు, 23 టీ20లు ఆడాడు.

కౌంటీల్లో కీలకమైన మ్యాచ్‌లు ఉన్న తరుణంలో రుతురాజ్‌లాంటి టాపార్డర్ బ్యాటర్ ఆడనుండటం తమకు లాభిస్తుందని యార్క్‌షైర్ హెడ్ కోచ్ ఆంథోని మెక్‌గ్రాత్ అన్నారు. అతని చేరిక తమ జట్టుకు అదనపు బలాన్ని చేకూరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యార్క్‌షైర్‌లాంటి ప్రముఖ ఇంగ్లండ్ కౌంటీ జట్టుకు ఆడటాన్ని గౌరవంగా భావిస్తున్నానని గైక్వాడ్ చెప్పాడు. దిగ్గజ భారత క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కూడా టీనేజ్‌లో యార్క్‌షైర్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 1992లో 19ఏళ్ల ప్రాయంలో సచిన్ యార్క్‌షైర్ తరఫున బరిలోకి దిగాడు.

## ఎలావెనిల్‌కు కాంస్యం.. ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్

స్పోర్ట్స్ న్యూస్,11 జూన్ ( క్రాంతి న్యూస్ ): ర్మనీ వేదికగా జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్‌లో భారత్ బోణీ కొట్టింది. పోటీల తొలిరోజైన మంగళవారం భారత యువ షూటర్ ఎలావెనిల్ వాలరివన్ కాంస్య పతకంతో మెరిసింది. మహిళల 10మీటర్ల ఎయిర్‌రైఫిల్ విభాగం ఫైనల్లో ఎలావెనిల్ 231.2 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచి కాంస్యం ఒడిసిపట్టుకుంది. ఇదే కేటగిరీలో జీఫీ వాంగ్ (252.7, చైనా), ఎన్జీ క్వోన్ (252.6, కొరియా) వరుసగా స్వర్ణ, రజత పతకాలు కైవసం చేసుకున్నారు. అంతకుముందు జరిగిన క్వాలిఫయింగ్ పోరులో ఎలావెనిల్ 635.9 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో 2023లో నాన్సి (634.7)పేరిట ఉన్న జాతీయ రికార్డును తాజాగా ఎలావెనిల్ అధిగమించింది. మరోవైపు మహిళల 25మీటర్ల పిస్టల్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో తెలంగాణ యువ షూటర్ ఇషాసింగ్ (294)నాలుగో స్థానంలో నిలిచింది. ఇదే కేటగిరీలో పోటీపడ్డ దివ్య (11), మనుభాకర్ (15), సిమ్రన్‌ప్రీత్‌కౌర్(24), రాహి సర్నోబత్ (47) తీవ్రంగా నిరాశపరిచారు.



## డబ్ల్యూటీసీ టోర్నీ.. ఇండియాకు దక్కే ప్రైజ్‌మనీ ఎంతంటే?

స్పోర్ట్స్ న్యూస్,11 జూన్ ( క్రాంతి న్యూస్ ): వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ ఇవాళ ప్రారంభం అయింది . దక్షిణాఫ్రియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య లార్డ్స్‌లో టైటిల్ సమరం జరగనుంది . డబ్ల్యూటీసీ విజేతలకు చెందిన ప్రైజ్‌మనీ ని గతంలోనే ఐసీసీ ప్రకటించింది. అయితే విజేత, రన్నరప్ జట్లతో పాటు మూడో స్థానంలో నిలిచిన టీమిండియా జట్టుకు ఎంత ప్రైజ్‌మనీ దక్కుతుందో ఇప్పటికే వెల్లడించారు.



టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్లోకి ఇండియా ప్రవేశించలేదు. కానీ ఆ జట్టుకు ప్రైజ్‌మనీలో భాగంగా 12.33 కోట్లు ఇవ్వనున్నారు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరిగే మ్యాచ్‌లో విజేతకు 3.6 మిలియన్ల డాలర్లు ఇవ్వనున్నారు. ఇక రన్నరప్ జట్టుకు 2.1 మిలియన్ల డాలర్ల ప్రైజ్‌మనీ ఇస్తారు.

రెండేండ్లపాటు 9 జట్ల మధ్య హోరాహోరీగా సాగిన డబ్ల్యూటీసీ సైకిల్‌లో 69.44 శాతంతో అగ్రస్థానం దక్కించుకున్న దక్షిణాఫ్రికా.. 19 టెస్టులాడి 13 విజయాలు, 67.54 శాతంతో రెండో స్థానంలో నిలిచిన ఆస్ట్రేలియా.. టైటిల్ కోసం నేటి నుంచి అమీతుమీ తేల్చుకోనున్నాయి. ప్యాట్ కమిన్స్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా జట్టు టైటిల్‌ను నిలబెట్టుకునేందుకు ప్రయత్నించనున్నది.

2023 జూన్‌లో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో ఇండియాను ఓడించి ఆస్ట్రేలియా టైటిల్ నెగ్గిన విషయం తెలిసిందే. ఇక తొలిసారి డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించాలని టెంబ బవుమా నేతృత్వంలోని దక్షిణాఫ్రికా ప్రయత్నిస్తోంది.

KR TV క్రాంతి
గురువారం 12 జూన్ 2025
సినిమా న్యూస్
epaper.krtvnews.com

# రెండు భాగాలుగా కార్తి చిత్రం!





కథానాయకుడు కార్తి వరుసగా సీక్వెల్ సినిమాలతో జోరు చూపించనున్నారు. ఆయన ఇప్పటికే 'సర్దార్'కు సీక్వెల్‌గా 'సర్దార్ 2'ను పూర్తి చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు తన 'ఖైదీ' చిత్రానికి కొనసాగింపుగా 'ఖైదీ 2'ను పట్టాలెక్కించేందుకు సమాయత్తమవుతున్నారు. అయితే ఇప్పుడీ జాబితాలోకి కొత్తగా మరో సినిమా కూడా చేరనున్నట్లు తెలుస్తోంది. కార్తి 29వ చిత్రాన్ని తమిళ తెరకెక్కించనున్నట్లు ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. దీన్ని డ్రీమ్ వారియర్స్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ ఏడాది చివర్లో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుందని సమాచారం. ఇది వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న కథతో సముద్ర నేపథ్యంగా సాగే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబు కానుంది. దీనికి 'మార్షల్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. కల్యాణీ ప్రియదర్శన్ కథానాయికగా కనిపించనుండగా.. వడివేలు కీలక పాత్ర పోషించనున్నారు. ఇది కార్తి కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ సినిమాగా నిర్మితం కానుంది.

## కాస్త ఓపిక పట్టాలి.. పూజాహెగ్డే

సినీరంగంలో హీరోలతో పోల్చుకుంటే నాయికల కెరీర్ స్పాన్ తక్కువగా ఉంటుంది. ఒకవేళ వరుసగా ఫ్లాపులు పలకరిస్తే సదరు కథానాయికల కెరీర్ ప్రశ్నార్థకంగా మారుతుంది. కానీ ఈ ట్రెండ్‌కు భిన్నంగా ఇండస్ట్రీలో నిలదొక్కుకుంటున్నది మంగళూరు సోయగం పూజాహెగ్డే. గత మూ డేళ్లుగా ఈ భామకు ఒక్క హిట్ కూడా దక్కలేదు. ఇటీవల వచ్చిన 'రెట్రో' సైతం డిజాస్టర్‌గా నిలిచింది.

వరుస ఫ్లాఫ్‌లు వచ్చినా చెక్కుచెదరని ఆత్మవిశ్వాసాన్ని కనబరుస్తున్నది పూజాహెగ్డే. కెరీర్‌లో ఇదొక బ్యాడ్‌ఫేజ్ అని, కాస్త ఓపిక పడితే అన్నీ సర్దుకుంటాయని విశ్వాసం వ్యక్తం చేస్తున్నది. అందుక్కారణం లేకపోలేదు. ప్రస్తుతం ఈ భామ చేతిలో ఉన్నవన్నీ భారీ చిత్రాలే. రజనీకాంత్ 'కూలీ'లో అతిథి పాత్రలో కనిపించనుంది.

ఇక దళపతి విజయ్‌తో కలిసి నటిస్తున్న 'జన నాయగన్'పై తమిళనాట భారీ అంచనాలున్నాయి. రాజకీయ రంగప్రవేశం దృష్ట్యా విజయ్ నటిస్తున్న చివరి చిత్రమిదే కావడంతో బ్లాక్‌బస్టర్ గ్యారంటీ అంటున్నారు. దీనితో పాటు తమిళంలో పూజాహెగ్డే 'కాంచన-4'లో నాయికగా నటిస్తున్నది. ఆ ప్రాజెక్ట్‌పై అంచనాలున్నాయి. ఈ సినిమాలతో తన కెరీర్ గాడిలో పడుతుందని, ఓ ఏడాది ఓపిక పడితే చాలు ఇక విజయాలే అంటున్నది పూజాహెగ్డే.

## ఉస్తాద్ ఆట మొదలైంది



'హరి హర వీరమల్లు' , 'ఓజీ' చిత్రాల్ని పూర్తి చేసిన కథానాయకుడు పవన్ కల్యాణ్ ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్' కోసం రంగంలోకి దిగారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. శ్రీలీల కథానాయిక. గౌతమి, అశుతోశ్ రానా, నవాబ్ షా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్ర కొత్త షెడ్యూల్ హైదరాబాద్‌లో మంగళవారం నుంచి ప్రారంభమైంది. దీనిలో భాగంగా ప్రత్యేకంగా సిద్ధం చేసిన సెట్‌లో పవన్, శ్రీలీలపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు.

దాదాపు నెల పాటు ఈ షెడ్యూల్ కొనసాగనున్నట్లు తెలుస్తోంది. పవన్ ఓవైపు తన రాజకీయ కార్యక్రమాల్ని కొనసాగిస్తూనే.. ఈ సుదీర్ఘ షెడ్యూల్‌లో పాలుపంచుకోనున్నారు. ఇది అన్నిరకాల వాణిజ్య హంగులతో నిండిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబు కానుంది. పవన్ ఇందులో శక్తిమంతమైన పోలీస్ పాత్రలో అలరించనున్నారు. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

## హారర్ థ్రిల్లర్ నిశ్శబ్ద



మనోజ్‌కుమార్, ఆశిత రెడ్డి జంటగా నటిస్తున్న హారర్ థ్రిల్లర్ 'నిశ్శబ్ద'. రమణమూర్తి తంగెళ్లపల్లి దర్శకుడు. శ్రీనివాస్, ఎం.సంధ్యారాణి నిర్మాతలు. చిత్రీకరణ పూర్తయింది. మంగళవారం టీజర్‌ను విడుదల చేశారు. కథానుగుణంగా రాత్రి వేళల్లో ఎక్కువ భాగం షూటింగ్ చేశామని, డిఫరెంట్ హారర్ థ్రిల్లర్‌గా మెప్పిస్తుందని, కథలోని మలుపులు ఉత్కంఠకు గురిచేస్తాయని దర్శకుడు తెలిపారు.

తన పుట్టినరోజు సందర్భంగా టీజర్ రిలీజ్ కావడం ఆనందంగా ఉందని, విభిన్న కాన్సెప్ట్‌తో ఈ సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందని నిర్మాత శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సినిమా ద్వారా కథానాయికగా పరిచయమవుతున్నానని, అభినయ ప్రధానమైన పాత్రలో నటించానని ఆశిత రెడ్డి చెప్పింది. స్ట్రాంగ్ కంటెంట్ ఉన్న చిత్రమిదని హీరో మనోజ్‌కుమార్ తెలిపారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రమణమూర్తి తంగెళ్లపల్లి.

## పాత్ర చిన్నదే కానీ ఇంపాక్ట్ మాత్రం మాములుగా లేదు



రీసెంట్ టైంలో ఓటీటీలో ట్రెండ్ అయిన సినిమా 'టూరిస్ట్ ఫ్యామిలీ'. ఇదో తమిళ మూవీ. ఓటీటీలో తెలుగు డబ్బింగ్ వెర్షన్ రిలీజ్ చేయడంతో మనోళ్లకు కూడా ఇది నచ్చేసింది. ఈ చిత్రంలో చిన్న పిల్లాడిగా చేసిన కమల్ జగదీశ్ కాకుండా ప్రధాన పాత్రధారి ధర్మదాస్.. ఇంటి యజమాని కూతురిగా నటించిన అమ్మాయి కూడా ఆకట్టుకుంటోంది. ఒక రకంగా చెప్పాలంటే ఈ సినిమాలో ఈమె పాత్ర చిన్నదే గానీ యువతకు తెగ నచ్చేసింది. దీంతో ఈ అమ్మాయి గురించి సెర్చ్ చేస్తున్నారు. ఇంతకీ ఈమె ఎవరంటే?

టూరిస్ట్ ఫ్యామిలీ'లో ధర్మదాస్ అద్దెకు ఉండే ఇంటి యజమాని కూతురిగా నటించిన అమ్మాయి అసలు పేరు యోగలక్ష్మి చూడటానికి డస్కీగా ఉన్నప్పటికీ ఈమె యాక్టింగ్‌కి యూత్ ఫిదా అవుతున్నారు. సినిమాలోని ఈమె ప్రపోజల్ సీన్‌ని రిపీట్స్‌లో చూస్తున్నారు. ఈమె విషయానికొస్తే.. ఈ సినిమా కంటే ముందు 'హార్ట్ బీట్', 'సింగపెన్నె' అనే వెబ్ సిరీసులు చేసింది. కాకపోతే ఓ మాదిరి గుర్తింపు మాత్రమే దక్కింది.

ఈ మధ్య యూట్యూబ్‌లో 'మ్యాచ్ ఫిక్సింగ్' షార్ట్ ఫిల్మ్‌లోనూ యోగలక్ష్మిం నటించింది. ఈమెది తమిళనాడే అయినప్పటికీ ఏ ప్రాంతానికి చెందిన అమ్మాయి అనే డీటైల్స్ దొరకట్లేదు. ప్రస్తుతానికైతే 'టూరిస్ట్ ఫ్యామిలీ' వల్ల ట్రెండ్ అవుతోంది. ఇప్పటికే పలు చిత్రాల్లో నటించేందుకు ఈమె అవకాశాలు కూడా వస్తున్నాయని తెలుస్తోంది. సోషల్ మీడియాలోనూ ఈమెపై కొన్ని మీమ్స్ కూడా వస్తుండటం విశేషం. మరి తెలుగులోనూ ఎవరైనా దర్శక నిర్మాతలు ఈమెకు ఛాన్స్ ఇస్తారేమో చూడాలి?



Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com